క్లుప్తంగా

అప్రమత్తంగా ఉండాలి

కంగ్టి(నారాయణఖేడ్): కంగ్టి మండలంలో అమాయకులకు మోసం చేసి డబ్బులు కాజేస్తున్న దొంగల ముఠా తిరుగుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఏసీలు తక్కువ ధరలకు ఇస్తామని, తక్కువ డౌన్ పేమెంట్ చేసి కొనుగోలు చేసుకోవాలని ఆశ చూపుతున్నట్లు తమకు శనివారం సమాచారం అందిందన్నారు. రూ. 5000లు చెల్లించి మిగితావి వాయిదాల్లో చెల్లించవచ్చని అమాయకులకు ఎరవేస్తున్నారన్నారు. అపరిచితులపై అనుమానం వచ్చిన వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఘన సత్కారం

జహీరాబాద్: విద్యార్థులను దేశ ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని బసవ మండపంలో ట్రస్మా ఆధ్వర్యంలో 80 పాఠశాలలకు చెందిన 526 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. డాక్టర్ భాస్కర్ యోగి, ఎస్‌ఐ కాశీనాథ్, ఎంఈఓ బస్వరాజ్, అల్లంరెడ్డి, డాక్టర్ అలిమొద్దీన్, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, టి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నీరు నిల్వకుండా చర్యలు

పటాన్‌చెరు టౌన్: మండలంలోని ముత్తంగి చెరువు అలుగు పారుతుండడంతో నీరంతా చిట్కుల్ గ్రామ పరిధిలోని రాధమ్మ కాలనీ, నాగార్జున, పార్థసారథి కాలనీల్లో చేరుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆదివారం ఎంపీఓ హరిశంకర్ గౌడ్, తహసీల్దార్ రంగారావు, పంచాయతీ కార్యదర్శి కవిత కాలనీలో పర్యటించారు. అలుగు నుంచి వచ్చే వరద నీరు రోడ్లపై నిలవకుండా పనులను చేయించారు.

డీజేలకు అనుమతి లేదు

మునిపల్లి(అందోల్): వినాయక మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదని బుదేరా ఎస్‌ఐ రాజేశ్ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని తాటిపల్లి, పెద్దచల్మెడ, అంతారం, మేళసంగ్యం, కంకోల్ గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో వినాయక మండపాలను పరిశీలించారు.

'కోట' ఆదర్శాలను చాటాలి

జహీరాబాద్ టౌన్: సమాజం కోసం జీవితాన్ని ధారపోసిన కోట విశ్వనాథ్ ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లినప్పుడే నిజమైన నివాళి అని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రముఖ్ వాసుజీ అన్నారు. ప్రముఖ సమాజ సేవకులు, ఆత్మ బంధు పరివార్, ఆదర్శ విద్యాలయం, శిశు మందిర్ పాఠశాలల వ్యవస్థాపకులు, ఆర్ఎస్ఎస్ నగర సంచాలకులు స్వర్గీయ కోట విశ్వనాథ్ సంస్మరణ దినోత్సవాన్ని ఆదివారం పట్టణంలో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన వాసుజీ మాట్లాడారు. కార్యక్రమంలో ఆదర్శ విద్యాలయ మాజీ అధ్యక్షులు బెజగం రాజేశ్వర్, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు శేషారావు, హనుమంతరావు, మల్గాన్ చక్రవర్తులు, డాక్టర్ సురేష్ కులకర్ణి, శ్రీనివాస్ గౌడ్, సోమశేఖర్, సురేష్ కుమార్, మడుపతి శ్రీశైలం శ్రీశైలం, ఆదర్శ విద్యాలయ ప్రిన్సిపాల్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకుడి బర్త్‌డే వేడుక




పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు

వట్‌పల్లి(అందోల్): కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేశ్‌జ్యోషి జన్మదిన వేడుకలు ఆదివారం వట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించడం చర్చనీయాంశమైంది. ఈ వేడుకల్లో ఎస్‌ఐ లక్ష్మణ్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొని కేక్ కట్ చేయించారు. ఎస్‌ఐ నాయకుడికి ఎస్‌ఐ కేక్ తినిపిస్తున్న ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో పోలీసుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

వర్ష బీభత్సానికి కూలిన ఇళ్లు

కొండాపూర్(సంగారెడ్డి): ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు వర్షార్పణం కావడమే కాకుండా ఇళ్లు కూలిపోయి చాలామంది నిరాశ్రయులు అయ్యారు. మల్కాపూర్‌లో షాకీరా బేగం ఇల్లు పూర్తిగా ధ్వంసం కాగా, గుంతపల్లి మత్తయి, నీరడి మల్లేశం ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. కొండాపూర్‌లో మంగళి పద్మ, అలియాబాద్‌లో సూర్యాపేట రాజు, సైదాపూర్‌లో కోల నర్సింలు, మంగళవారం సామేల్, తలారి మాణెమ్మ, అశోక్ ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. గారకుర్తి ప్రవీణ్ కుమార్ ఇల్లు పూర్తిగా కూలిపోయింది. ప్రభుత్వం ఆదుకోవాలని వీరంతా డిమాండ్ చేస్తున్నారు.



వర్షాలకు కూలిన ఇంటి ముందు గారకుర్తి ప్రవీణ్ కుటుంబ సభ్యులు



రామచంద్రాపురం(పటాన్‌చెరు): అశోక్‌నగర్ వినాయక మండపంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



హత్నూర(సంగారెడ్డి): హత్నూరలో వినాయకుని విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు



నారాయణఖేడ్: గణపతిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి దంపతులు



పటాన్‌చెరు టౌన్: స్వామివారి పల్లకీ సేవ నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు



పటాన్‌చెరు: ప్రత్యేక పూజలో మున్సిపల్ వైస్ చైర్మన్ నర్సింహగౌడ్



న్యాల్‌కల్(జహీరాబాద్): టేకూర్‌లో గణనాథునికి పూజలు



కల్హేర్(నారాయణఖేడ్): బల్యంచెల్క తండాలో రవాణా శాఖ అధికారి కిషన్‌సింగ్ పూజలు



జహీరాబాద్: సాయిరాం కాలనీలో వినాయకుడి విగ్రహం వద్ద ప్రముఖులు



మునిపల్లి(అందోల్): తాటిపల్లిలో



కంగ్టి(నారాయణఖేడ్): బాన్సువాడలో..



రాయికోడ్: పూజా కార్యక్రమంలో భక్తులు



వట్‌పల్లి(అందోల్): కన్‌సాన్‌పల్లిలో మట్టి వినాయకుడికి పూజలు చేస్తున్న గృహిణి



ఝరాసంగం(జహీరాబాద్) : బసవేశ్వరయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం



పటాన్‌చెరు టౌన్: చిట్కుల్ హనుమాన్ యూత్‌తో నీలం మధు



సదాశివపేట(సంగారెడ్డి): రాఘవేంద్రనగర్ కాలనీలోని వినాయక విగ్రహం వద్ద భక్తులు

గణేశ్ మహరాజ్‌కీ జై

వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాలకు విద్యుత్ దీపాలు, అలాగే స్వామివారికి ప్రత్యేక అలంకరణ గావించారు. ఉదయాన్నే మహిళలు మండపాల వద్దకు చేరుకొని పూజలు చేశారు. స్వామి వారి ఆశీర్వచనలు పొందారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఆ ఐదుగురిపై వేటుకు రంగం సిద్ధం!

- శాఖాపర విచారణ జరిపిన అధికారులు
- సస్పెండ్ చేయాలని సూచన

రుణమాఫీపై తప్పుడు నివేదిక ఇచ్చిన పీఏసీఎస్ సీఈఓలు

నారాయణఖేడ్: రుణమాఫీ విషయంలో ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చినందుకు ఐదుగురు పీఏసీఎస్ సీఈవోలపై ప్రభుత్వం వేటుకు రంగంసిద్ధం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూడు విడతల్లో రైతులకు రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేసింది. ప్రభుత్వం రుణమాఫీ చేసినప్పటికీ గతంలో ఎస్‌బీఐ పరిధిలో సీడెడ్ సహకార సంఘాల పరిధిలోని రైతులకు రుణమాఫీ వర్తించని పరిస్థితి నెలకొంది. నారాయణఖేడ్ డివిజన్ పరిధిలో 12 సహకారసంఘాలు ఉండగా, ప్రస్తుతం 6 సీడెడ్ సహకార సంఘాలు ఉన్నాయి. గతంలో 8 సీడెడ్ సహకార సంఘాలు ఉంటే క్రిష్ణాపూర్, బొక్కస్‌గాం సహకార సంఘాలను సహకార బ్యాంకు పరిధిలోకి విలీనం చేశారు. 2017లో ఎస్‌బీహెచ్‌ను, ఎస్‌బీఐలో విలీనం చేయడంతో అప్పటినుంచి సీడెడ్ సహకార సంఘాల పరిధిలోని రైతులకు కొత్త రుణాలు లభించడం, పాతవి రెన్యువల్ చేయలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2018 నుండి 2023 డిసెంబరు వరకు రుణాలుపొందిన వారికి మాత్రమే రుణమాఫీ వర్తింప చేయడంతో ఖేడ్ పరిధిలోని సంజీవన్‌రావుపేట్, గంగాపూర్, మార్డి, కద్పల్, కల్హేర్ సొసైటీల సీఈవోలు రైతులకు రుణమాఫీ వర్తించాలనే ఆలోచనతో ఈ సొసైటీల పరిధిలోని రైతులు 2019 లో రుణాలు తీసుకున్నట్లు ప్రభుత్వానికి సమాచారం ఇచ్చారు. దీంతో రాష్ట్రంలోని మిగతా సీడెడ్ సొసైటీల పరిధిలోని రైతులెవ్వరికీ రుణమాఫీ వర్తించడం లేదని, ఎస్‌బీఐలో ఎస్‌బీహెచ్ విలీనం అయిన అనంతరం ఎక్కడ కూడా సీడెడ్ సొసైటీల వారికి రుణాలు ఇవ్వడం, రెన్యూవల్ చేయక పోవడంతో రుణమాఫీ ఎలా వర్తిస్తుందని సహకారశాఖ డైరెక్టర్ ఈవిషయమై ఇటీవల విచారణ జరిపించారు. సహకార శాఖ అధికారి నాగేశ్వర్‌రావు బృందం విచారణ జరుపడంతో ఐదు సహకార శాఖల సీఈవోలు తప్పుడు సమాచారం ఇచ్చినట్లు సహకార సంఘాల డైరెక్టర్‌కు నివేదిక సమర్పించినట్లు తెలిసింది. దీంతో సహకార శాఖ డైరెక్టర్, జిల్లా సహకార అధికారికి కద్పల్, సంజీవన్‌రావుపేట్, కల్హేర్, మార్డి, గంగాపూర్ పీఏసీఎస్‌ల సీఈవోలను సస్పెండ్ చేయాలని సూచించినట్లు తెలిసింది. నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని ఆరు సీడెడ్ సొసైటీలలో దాదాపు ఇరవై ఆరు వందల మంది రైతులకు సంబంధించి పదకొండుకోట్ల రూపాయలకు పై చిలుకు రుణమాఫీ వర్తించకుండా పోయింది. బీబీపేట సైతం సీడెడ్ సొసైటీగా ఉన్నప్పటికీ ఆ సొసైటీ సీఈవో మాత్రం తప్పుడు సమాచారం ఇవ్వలేదని తెలిసింది. మార్డి సొసైటీ సీఈవో ఇప్పటికే సస్పెండ్‌లో ఉండడంతో మిగతా నలుగురిపై త్వరలో వేటు పడనున్నట్లు తెలిసింది. ఈ విషయమై ఖేడ్ డివిజన్ సహకార శాఖ అధికారి చిన్నారావును ప్రశ్నించగా ఐదుగురిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించినప్పటికీ మార్డి సీఈవో ఇప్పటికే సస్పెండ్‌లో ఉన్నారని మిగతా వారిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

సెల్ఫీ విత్ గణపతి

సంగారెడ్డి జోన్ : పర్యావరణాన్ని కాపాడుతూ, భక్తి భావాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో సాక్షి ఆధ్వర్యంలో చేపట్టిన సెల్ఫీ విత్ '' మా ఇంటి మట్టి గణపతి''కి జిల్లాలోని భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. భక్తులు తమ ఇంట్లో మట్టి వినాయక ప్రతిమలకు పూజలు చేసిన అనంతరం తమ కుటుంబ సభ్యులతో కలిసి సెల్ఫీ తీసుకుని, సాక్షి వాట్సాప్‌కు పంపించారు. దీంతో పర్యావరణ హిత, భక్తి భావాన్ని పెంపొందించాలనే లక్ష్యం దిశగా జిల్లాలోని వినాయక భక్తులు ముందుకు సాగుతున్నారు.



సంధ్య , సప్తగిరి కాలనీ , సంగారెడ్డి



శ్రీనందన్ రియాన్విక, అందోల్



సాత్విక్ , జోగిపేట



శిల్ప సంగారెడ్డి



బాలకృష్ణ రెడ్డి , అందోల్



ప్రజ్ఞ నాగరాజ్ , సంగారెడ్డి



అఖిల్, సంగారెడ్డి



రామకృష్ణ, సదాశివపేట



ఎన్.రమాకాంత్, జహీరాబాద్



కె.హాసిని, ఆనంద్‌నగర్ కాలని, జహీరాబాద్



లావణ్యశివశంకర్, గ్రామం, దౌల్తాబాద్, మం.హత్నూర



ప్రవీణ, సనా వెంచర్, చిట్కుల్

నీటిలో మునిగిన పత్తి పంట

ఆందోళనలో రైతులు

మునిపల్లి(అందోల్): కురుస్తున్న వర్షాలకు పత్తి పంట నీటిలో మునిగిపోయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆదివారం తెల్లవారుజామున భారీ వర్షం పడింది. రోజు వర్షం పడుతుండటంతో లోతట్టు ప్రాంతాల వ్యవసాయ భూముల్లోకి నీరు నిలిచింది. 15 రోజుల నుంచి వాన కురుస్తూనే ఉండగా.. మండలంలోని మన్‌సాన్‌పల్లి, పిల్లోడి, తాటిపల్లి, బోడపల్లి, పెద్దలోడి, చీలపల్లి, మక్తక్యాసారం, గార్లపల్లి, బోడ్పట్‌పల్లి, లింగంపల్లి, బుదేరా గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో పత్తి పంట కొట్టుకుపోయింది. ఎకరాకు 20 వేల రూపాయల చొప్పున కౌలుకు భూములను తీసుకోవడం, పంట సాగుకు పెట్టిన పెట్టుబడి నష్టపోవడం జరిగిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాల కారణంగా అప్పుల ఊబిలో కురుకుపోయినట్లు తెలిపారు. అధికారులు పంట నష్టపరిహారం ఇప్పించాలని కోరుతున్నారు.



మన్‌సాన్‌పల్లిలో పత్తి పంటలో నిలిచిన వర్షం నీళ్లు

సంక్షిప్త వార్తలు

◆ నూతన కార్యవర్గం

సదాశివపేట(సంగారెడ్డి): సదాశివపేట పట్టణం ఎడ్ల బజార్ బసవేశ్వర వీరశైవ సమాజం నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఆదివారం మందిరంలో ఏర్పాటు చేసిన వీరశైవలింగాయత్ సమాజంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎడ్ల బజార్ బసవేశ్వర వీరశైవ సమాజం అధ్యక్షులుగా గందిగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అన్మిశెట్టి జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా సిందిరికేరి వినోద్‌కుమార్, కోశాధికారిగా అమ్రాది రాచన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా గౌరి శంకర్, కూర మల్లేశం, గుణాకర్‌లు వ్యవహరించారు.

◆ ప్రజల్లో భక్తిభావం పెరగాలి

మునిపల్లి(అందోల్): భక్తితోనే ముక్తి దొరుకుతుందని విజయ్ నాగలింగేశ్వర స్వామి భక్తులకు తెలిపారు. ఆదివారం మండలంలోని కంకోల్, మగ్దుంపల్లి గ్రామాల శివారులోని శివాలయం గుట్టపై భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో స్వామి భక్తులకు ఉపదేశించారు. వీరన్న పటేల్, సంగయ్యస్వామి, పరమేశ్వర్ పటేల్, వీరన్న పటేల్, సంగమేశ్వర్ స్వామి, శంకరయ్య స్వామి, పెద్దలోడి వీరన్న స్వామి పాల్గొన్నారు.

◆ ఘనంగా స్త్రీల మైత్రి ఆరాధన

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలం కాసాల దక్షిణ ఇండియా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్త్రీల మైత్రి ఆరాధన ఉత్సవం ఘనంగా నిర్వహించారు. మెదక్ అధ్యక్షుడు మండలం నూతనంగా ఏర్పాటైన పాస్టరేట్ కాసాల నందు రెవ బి కాంతారావు, గురువుల ఆధ్వర్యంలో ఘనంగా స్త్రీల మైత్రి ఆరాధన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ డీసీసీ స్త్రీల సెక్రటరీ ప్రసన్నకుమారి హాజరయ్యారు. అమృతరావు, పాముల భాస్కర్, నాయికోటి ప్రభాకర్, రమేష్, భాస్కర్, సాగర్, సుభాష్ పాల్గొన్నారు.

◆ పద్యసారస్వత పురస్కారాలు

నారాయణఖేడ్: నిరంతరం సాహిత్య సేవలో ముందుంటూ తెలుగు, హిందీ సాహిత్యంలో విశేష కృషి చేసిన నారాయణఖేడ్ ప్రాంత సాహితీ వేత్తలైన మన్మథ కిషోర్, చంద్రశేఖర్ ఆచార్యలను తెలంగాణ పద్యసారస్వత విశిష్ట పురస్కారాలను ప్రదానం చేశారు. హైదరాబాద్ రవీంద్రభారతీలో జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ సాహిత్య పరిషత్ తెలంగాణ శాఖ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి, ప్రముఖ పత్రిక సంపాదకులు డీఎస్ ప్రసాద్, పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యామ్, ఈ గురుకులం ఫౌండర్ ఆకెళ్ళ రాఘవేంద్రరావు, రసగీతి అధ్యక్షులు మహిపాల్‌డ్డిలు పురస్కారాలను అందించారు. కార్యక్రమంలో తెలంగాణ పద్యసారస్వత పీఠం అధ్యక్షులు అవుసల భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ట్రేడింగ్ పద్యాల సంచిక ఆవిష్కరణ చేశారు. పలువురు నారాయణఖేడ్ సాహితీ సంస్థ సభ్యులు రాజయ్య ఆచార్య, జగదీష్ ఆచార్య పాల్గొన్నారు.

◆ ఎస్‌జీటీయూ కో కన్వీనర్‌గా కిష్టయ్య

జహీరాబాద్ టౌన్: సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం(ఎస్‌జీటీయూ) జిల్లా కో కన్వీనర్‌గా జహీరాబాద్‌కు చెందిన నిమ్మల కిష్టయ్య నియమితులయ్యారు. సంగారెడ్డిలో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలోఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం కో కన్వీనర్లను నియమించారు. ఈ సందర్భంగా కిష్టయ్య మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. త్వరలో మండల కమిటీలను వేస్తామన్నారు.

◆ జాతీయ రహదారి జలమయం

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని నాగ్సాన్ పల్లి శివారులో జాతీయ రహదారి పైకి శనివారం భారీగా వరద నీరు చేరి చెరువును తలపించింది. దాదాపుగా 6 గంటల పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ట్రాఫిక్ జాం కావడంతో సంగారెడ్డి నుంచి సదాశివపేట వైపు వెళ్లేందుకు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. పోలీసులు ఘటన స్థలానికి వాటర్‌ను మళ్లించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

◆ ఆర్థిక సాయం

సంగారెడ్డి : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నీటి పారుదల శాఖలో పనిచేస్తున్న కార్మికుడు మృతి చెందడంతో తోటి కార్మికులు ఆర్థిక సాయం చేశారు. పంప్ హౌస్‌లో పనిచేస్తున్న కుమ్మరి రమేష్ కుటుంబానికి 97 మంది కార్మికులు ఒకరోజు మూల వేతనం వసూలు చేసి రూ.38,800 ఆదివారం తాళపల్లి గ్రామంలో మృతుని కుటుంబ సభ్యులకు అందించారు.

జహీరాబాద్: న్యాల్‌కల్ మండలం అమిరాబాద్ గ్రామానికి చెందిన రవీందర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. రవీందర్ చీకుర్తి వద్ద వరద నీటిలో కొట్టుకుపోయి మృతి చెందడం తెలిసిందే. ఆదివారం కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఎస్.ఉజ్వల్‌రెడ్డి తరపున బాధిత కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ నాయకులు పి.నాగిరెడ్డి, జి.కిరణ్‌కుమార్‌గౌడ్, జగదీశ్వర్‌రెడ్డి, రాజేష్ తదితరులు గ్రామానికి వెళ్లి అందజేశారు.

◆ అంత్య క్రియలకు ఆర్థిక సాయం

సంగారెడ్డి : పుల్కల్ మండలం కోడూరు గ్రామంలో సగ్గల బుజ్జమ్మ కొద్దీ రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందింది. ఆమెకు ఒక కొడుకు ఉన్నా అతను మానసిక సమస్యతో బాధపడుతున్నాడు. దహన సంస్కారాలకు డబ్బు లేకపోతే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని త్రిష దామోదర్‌కు తెలిపారు. తక్షణ సాయం కింద రూ.10వేలు ఆమె అందించారు. రవీందర్, మహేష్, రాజు, అనంతరాంలు, బుచ్చయ్య, నాగేష్ సుధాకర్ పాల్గొన్నారు.

◆ ర్యాకల్ చెరువుకు బుంగ

నారాయణఖేడ్: నారాయణఖేడ్ మండలంలోని ర్యాకల్ పెద్దచెరువు కుడికాలువ తూము సమీపంలో ఆదివారం బుంగ పడింది. ఈ చెరువుకింద 300 ఎకరాల ఆయకట్టు ఉంది. ఇటీవలి భారీ వర్షాలకే చెరువునిండి అలుగు పారింది. శనివారం రాత్రితో పాటు ఆదివారం పలుమార్లు భారీ వర్షం కురియడంతో ఒక్కసారిగా తూము సమీపంలో బుంగపడి నీరు వృధాగా పోతుండగా గుర్తించిన రైతులు గంట పాటు శ్రమించి బుంగను పూడ్చారు. నీటిపారుదలశాఖ అధికారులు స్పందించి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

◆ టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఉజ్వల్‌రెడ్డి

జహీరాబాద్: నూతన పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌ను పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్.ఉజ్వల్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం గాంధీభవన్‌లో కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నాయకుడి బాధ్యతలు ఎంతో అవసరం ఉందని అధిష్టానం గుర్తించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

◆ హనుమాన్ చాలీసా పారాయణం

సంగారెడ్డి : చౌటకూర్ మండలం ఓన్నాపూర్ గ్రామంలో 17వ వారం హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ చౌటకూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు ప్రభుకుమార్ గౌడ్, తదిరులు పాల్గొన్నారు.